[redacted]

రక్తం వెల్లువలు. అమ్మ—నాన్న వచ్చారు. అమ్మ శాపనార్థాలు పెడుతోంది అరుణని. ఆ సంబంధం మంచిదికాదని. వాళ్ళు రాత్రి వెళ్ళిపోయారు. తను హాస్పిటల్లోనే వున్నాడు. కాసేపటికి అన్నయ్య కదిలాడు. సైగచేసి.నోరుపెగల్చుకొనిఅరుణఅన్నాడు అతి కష్టంమీద. తను అరుణవాళ్ళ పక్కింటికి అరుణని రమ్మని ఫోనుచేశాడు. అరుణ వచ్చింది.అన్నయ్యశక్తినంతాకూడదీసుకుని చెప్పాడు. "చిన్నీ. చిన్నప్పటినించీ నా బుక్కులు. పెన్నులు వాడావ్. నా బట్టలు కట్టుకున్నావ్. ఇప్పుడు నా భార్యనికూడా పంచుకోవాలి. నిజం. అరుణకి మూడోనెల. నాకు మాటివ్వాలి!" తను అవాక్కయిపోయాడు. "అరుణకి అన్యాయం చేయను" అన్నాడు. నోరు ఎండిపోయింది. ఏం తోచలేదు. అన్నయ్య బలవంతంగా తనచెయ్యి అరుణచెయ్యి కలిపాడు. కొద్దిసేపు తర్వాత అన్నయ్య పోయాడు.

అరుణ ఇప్పుడు తనభార్య. అమ్మ ఇష్టానికి వ్యతిరేకంగా అన్నయ్యకోసం. అరుణ కోసం పెళ్ళాడాడు. తన స్వార్థంకూడా ఉందా? ఏమో? ఆ రహస్యం తనూ అరుణ దాచుకున్నారు. ఏంచేస్తారు పైకి చెప్పలేరు. లోపల దావానలం. చక్రధారి కాలేజీలో అన్నమాటలు ఎంత కరెక్టు. తనెంతతప్పు చేశాడు.అరుణకి తనుసెకండ్ హేండ్. తనకి అరుణ సెకండ్ హేండ్.

రావ్ చాలాదూరం వచ్చేశాడు. దూరంగా సెకండ్ హేండ్ షాపులోంచి కేకలు వినిపిస్తున్నాయి. వడి వడిగా ఇంటికి వెళ్ళడానికి బస్స్టాపువైపు నడిచాడు. ●

# ఇఫ్ యూ వాంట్ టు లవ్ మి

ఎస్. డి. సౌజన్య

కాలేజీ బ్యూటీ రెండు జడల సీత. బాపూ బొమ్మలా ఎర్రగా. బుర్రగా. అందంగా వుంటుంది! అయితే కాస్త గర్వంతో చాలా రిజర్వ్‌గా వుండటంతో. రోడ్‌సైడ్ రోమియోలకు ఆమె అన్నా. ఆమెతో వుండే తెల్ల బొచ్చు కుక్కన్నా చచ్చే భయం!

ఒక రోజు- రామూ. గోపి. కృష్ణ. ప్రసాద్ అనే మిత్రులు రెండు జడల సీతతో ఓ అరగంట సంభాషణ ఎవరుచేస్తే మిగిలినవాళ్ళు ఆ విజేతకు 'విజయా బార్'లో మంచి మందు పార్టీ యిచ్చుకునే ప్రామిస్‌లు చేసుకున్నారు!

ఒకరోజు ప్రసాద్ సీత సాయంత్రం పూట పార్కులో కూర్చునే బెంచీప్రక్కనే తిష్టవేసి ఆమెకు యింటరెస్టని తెలిసిన 'ఛేజ్' నవలలు కొత్తవి తెచ్చుకుని. సీతను పలకరించే ప్రయత్నం చేశాడు. అయితే సీత అతని ఆంతర్యమేమిటో పసిగట్టినట్టు అతన్ని పలకరించకుండా. అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయింది.

మరునాడు గోపీ. కృష్ణలు మారువేషాలు వేసుకొని ఒకరు చిలకజోస్యం చెప్పే వ్యక్తిగా. మరొకరు ఆ జోస్యం చెప్పించుకునే వ్యక్తిగా వ్యవహరిస్తూ సీత కూర్చునే బెంచిప్రక్కనే పార్కులో పాగావేశారు. గోపీ చిలుక ద్వారా చెబుతున్న జోస్యం తనపట్ల అక్షరాలా నిజమేనని కృష్ణ ఎంతో నమ్మకం కలిగేట్టు పలకసాగాడు! అయితే సీత. అలాంటి జోస్యంలో ఆసక్తి చూపక అక్కడి నుంచి వెళ్ళిపోయింది.

ఇక మిగిలినవాడు రాము! రాము మనస్తత్వ శాస్త్రం చదువుతున్న విద్యార్థి! అతనొక పథకం వేసి సీతతో అరగంటే కాక రోజూ మాట్లాడే ఏర్పాటు చేసుకున్నాడు. అతను ఈ అసాధ్యమైన పనిని ఎలా సుసాధ్యం చేసుకున్నాడో మిత్రులెవ్వరికీ అంతు పట్టలేదు! అయితే పార్టీ తీసుకుంటున్న రోజు మాత్రం జరిగిందేమిటో మిత్రులకు చెప్పాడు రాము! మిత్రులందరూ ఆశ్చర్యపోయారు.



రామూ చెప్పిన తన రహస్య పథకం యిది! సీతను రోజూ తన బొచ్చుకుక్కతో పార్కుకు వచ్చి. పెద్ద మర్రిచెట్టు క్రింద వున్న ఒకే బెంచీమీద ఒకేచోట కూర్చోవటం అలవాటు!

అందుకే రామూ తెలివిగా ఒక ఎండు చేపను తెచ్చి రహస్యంగా మర్రి చెట్టు పై కొమ్మల్లో. ఒకచోట నల్ల దారంతో కట్టాడు. సీతతో వచ్చిన బొచ్చుకుక్కను ఆకర్షించడానికి మర్రిచెట్టు మొదల్లో. కాస్త వెనక కాళ్ళ మీద నిలబడితే కుక్కకి అందేట్టు చిన్న చిన్న ఎండు చేపముక్కలు గుండుసూదులతో గుచ్చి వుంచాడు!

పార్కుకి సీత కుక్కతో రాగానే. కుక్కను మామూలుగా అటూ యిటూ తిరగటానికి వదలుతుంది. కుక్కను ఆమె అలా వదలగానే. అది ఎండుచేప ముక్కల వాసనకు ఆకర్షింపబడి ఒక్కొక్క ముక్క తింటూ. చివరికి చెట్టెక్కి ఎలాగో కొమ్మల పైకి మెట్లులా ఎక్కుతూ. పెద్ద ఎండు చేపముక్కను ఆరగించింది! అయితే అది పైకి వెళ్ళటం వెళ్ళిందిగాని. దిగటం రాలేదు! అక్కడి నుంచి క్రిందికి దూకటానికి భయంవేసి "బౌ! బౌ!" అంటూ అరవసాగింది.

కాస్సేపటికి కుక్క అరుపులు మర్రి చెట్టు మీదనుంచి రావటమెలా సాధ్యమో అర్థంకాక. సీత కంగారుగా వెళ్ళి "టామీ! టామీ!" అంటూ అరవసాగింది? మర్రి చెట్టు ఎక్కడం ఆమెకు రాక యిబ్బంది పడిపోతూ. చెట్టు చుట్టూ తిరుగుతున్న సీత దగ్గరికి రాముడు. ఆపద్బాంధవుడిలా వచ్చి చెట్టెక్కి టామీనిదింపి సురక్షితంగా దాన్ని సీతకు అప్పజెప్పాడు. ఆ క్షణం నుంచి సీతా రాములు ఫ్రెండ్స్ అయిపోయారు! అందుకే సైకాలజీలోని "ఇఫ్ యు వాంట్ టు లవ్ మీ—లవ్ మై డాగ్ ఫస్ట్!" అన్న సూత్రాన్ని రామూ ఆచరణలో పెట్టాడు. ●